స్కెచ్ :

# ★ వత్యాసం ★

మానేపల్లి సత్యనారాయణ

పైన ఫాను గిరగిరా తిరుగుతోంది. కుర్రాళ్లు వచ్చిన వాళ్ళకి బట్టలు చూపిస్తున్నారు. ఆ కొట్టు కొత్తగా ఓపెన్ అయింది. యజమాని యర్రంరాజు స్ప్రింగ్ చైర్‌లో కూచుని ఆలోచనల్లో మునిగిపోయాడు........

దగ్గిర మూడు లక్షల పెట్టుబడితో అధునిక పద్ధతిలో బట్టలకొట్టు ప్రారంభించాడు తను. కేవలం బిల్డింగుకే పాతిక వేలయ్యింది. 'రాజా టెక్స్‌టైల్సు' అని పేరు పెట్టారు. యిది యింతముందు పేరుమోసిన బట్టల షాపు 'కృష్ణా క్లాత్ ఎంపోరియం' ను మించి పోతోందనుకుంటున్నారందరూను. అనుసుమరి.... అనుకోరూ. చాలాజనం తన కొట్టుకే తిరుగుతున్నారు.. తెరిచి రెండు నెల్లయినా కాలేదు. ఎకౌంటుల్లో మప్పయివేలపైన లాభాలు కనిపిస్తున్నాయి. ఎంతలేదన్నా ప్రతినెలా పదిహేను వేం యినా మిగలక మానదు. ఈ ఏడాది గడవనిచ్చి పీలు చూసుకుని, ఓ సినిమా హాలుకూడా కట్టించటం మంచిది. ఒక పెద్దహాలు... మోడరన్ ఫాషన్‌లో.... లక్ష అయినాసరే ఖర్చుచేసి కట్టించెయ్యాలి. దానివల్ల బోల్డు లాభాలొస్తాయి. యిక తన ఆస్తి అలా.... అలా....

వందరూపాయిల కాయితం కనిపించి ఆలోచన్లు ఆగాయి. తీసుకున్నవాటికి బిల్లు రాశాడు ఎకౌంటు గుమస్తా. తను నోటు తీసుకుని చిల్లర యిచ్చేశాడు.

ఎత్తుగా, సొరుగులో చేతికి తగిలిన నోట్ల కట్ట.... అలాఅలా పెరిగి... సినిమా హాలంతయింది, యర్రంరాజు మనసులో.

◆ ◆ ◆

ముకుందం రాసిన కథొటి యీ నెల "భారతి"లో అచ్చయింది - అమాంతంగా. దానికి పారితోషికంగా యివ్వాళ ముప్పయి రూపాయిల మనియార్డరొచ్చింది. పోస్టు మేనిచ్చిన మూడు పదిరూపాయల నోట్లు పట్టుకుని అలాగే కుర్చీలో కూర్చుండిపోయాడు.... కరెన్సీ రెపరెప లాడుతోంటే,.... ఊహలు మేఘాల్ని దాటాయి.

తను రాసిన కథలు అచ్చుగావటం, యిది మొదటిసారేం గాదు. యింతకు ముందు నాలుగయిదు సార్లు వివిధ పత్రికల్లో అచ్చు అవనే అయినయ్. మొన్నొక రోజున తన స్నేహితుడు చంద్రరావు. తనురాసిన కథ చదివి మెచ్చేసుగుని, 'నీ కథలు 'గోపీచంద్' పక్కలో వుంటాయ్, నీకు ఉజ్జ్వల భవిష్యత్తు వుంది" అనేశాడు నిజంగా నిజమే కావొచ్చు. తను ఓ పెద్ద రచయిత అయిపోతాడు తనని అందరూ ఆదర్శ ప్రాయంగా తీసుకుంటారు. తన సాహిత్యం తరతరాలు, చిరకాలం వర్ధిల్లిపోతుంది గామోసు

ముకుందం మొన్నే ఒక నవల కూడా రాయడం ప్రారంభించాడు. కొంతవరకూ వచ్చింది. దానికి 'ఆశాకిరణం' అని పేరు పెడదాం అనుకుంటున్నాడు. ఆ పుస్తకం నిజంగా తెలుగు సాహిత్యం పాలిటి 'ఆశాకిరణం, కాగల్దు. అని దబ్బున పూర్తిచేసి ఏ 'దేశి కవితామండలి' వారికో యివ్వడం మంచిది. వీలయితే 'గోపీచంద్' గార్ని పరిచయం చేసుగుని, ఆయనచేత పరిచయ వాక్యాలు రాయించుకోవాలి.... ఆఁ....

ముకుందం గబగబా, సగం రాసిన నవల తాలూకు కాయితాలు తీసి, రాయడం ప్రారంభించాడు.

మనసులో గోపీచంద్ పుస్తకాలు బైండ్లు, బైండ్లుగా....వరసగా.... మెరుస్తో ...కనిపిస్తూ కదుల్తున్నయ్.

◆ ◆ ◆

రంగమణి, రాజారావుకేసి చూసింది. యిద్దరిదీ ఓకే క్లాసు. యింతకు ముందు చాలాసార్లు చూసింది అతనికేసి. రాజారావుతో రెండు మూడుసార్లు మాట్లాడింది కూడాను - ముందుగా రావు పలకరిస్తేనే ననుకోండి....

*ఆ అదును తీసుగుని రాజారావు, రంగ* మణిని ప్రేమించడం ప్రారంభించాడు. రోజూకు తనకేసిఎన్నిసార్లు చూస్తుందో లెక్క పెట్టుకుంటున్నాడు. రంగమణి కూచునే బెంచీ కెదురుగా కూచుంటాడు రాజారావు.

తనని చూసి యేదో ప్రేమచేతనే గామోసు, సిగ్గుపడిపోతుంది అనుకుంటాడు తను కనిపించగానే ఆమె మొహం తిప్పుకోవడాన్ని చూసి అదంతా సెంట్ పర్సంట్‌లే అని అతని వుద్దేశ్యం. వాళ్ల నాన్న కమీషనర్‌ట ! చాలా.... చాలా మంచి వాడట. ఒకసారి ఆయన ఒక సభలో కులాంతర వివాహాల గురించి మాట్టాడ్డం విన్నాడు, రాజారావు.

'రంగమణి లేక పోయిందిగాని పక్కన లేపోతే "మీ అమ్మాయిన్నేను చేసేసుకుంటున్నానండోయ్ పెళ్ళి అని తప్పకండా చెప్పేద్దును" అనుకున్నాడు.

............ 'మొన్న మీరు చెప్పిన నోట్సు రాసుకోలేదు' అన్నది రంగమణి, లెక్చెరరు లేపాక్షీరావుతో, రాజారావు వింటూండగానే.

"అలాగా.... మిస్టర్ రాజారావ్. మీరు రాసినట్టున్నారు గదూ.... రేపు మీ నోట్సు ఒకసారి యీమె కివ్వండి"అన్నాడు లేపాక్షీరావు.... రాజారావు నుద్దేశించి, రాజారావు కాలరెత్తేడు.

ఆరోజు రాత్రి రాజారావుకు, తనకీ రంగమణికీ పెళ్ళయినట్టూ, యిద్దరూ హనీమూన్‌కి వెళ్తున్నట్టూ.... కల.

* * *

అప్పల కొండ, రామకృష్ణా సామిల్స్‌లో ఒక కూలీ, దుమలు కొరేలా పని చేస్తాడు. వంటి నిండా దుమ్ము, బలంగా- గుండ్రంగా- కదిలే కండలూ.... సాయంత్రం

(తరువాయి 25 వ పేజీలో)

ఈ సంస్థ అవతరిస్తూనే అవార్డు చలన చిత్రోత్సవం ఏర్పాటు చేసినది. తగు ప్రచారం ద్వారా ఈ సంస్థ తెలుగు ప్రేక్షకులలో ఉన్నతమైన అభిరుచి కల్గించగలదని విశ్వసిస్తున్నాం.

భరణీవారి దాటసారి విజయవంతం కావడం, అవార్డు చలన చిత్ర ప్రదర్శన, అంతర్జాతీయ చలన చిత్ర సంస్థ అవతరణ కారుచీకటిలో వున్న తెలుగు చిత్ర పరిశ్రమకు కాంతిరేఖలు కాగలవని ఆశిస్తున్నాం.

## వ్యత్యాసం

(18 వ పేజీ తరువాయి)

యింటికొచ్చి నూతిదగ్గర స్నానం చేస్తాడు. ఆలోచనల్లేని మనసుతో హాయిగా గడిపేస్తాడు. మిరపకాయ కొరుక్కుని అంబలి తాగి, చాపమీద, నూరితో, పడుకుంటాడు.. తలలో.... కార్ఖానాలు, కరకర తెగిపోయే దూలాలు, దుమ్ముకొట్టిన గోళ్ళతో తోటి కూలీలు.... గజిబిజిగా గోల........కొత్తగా ప్రారంభించిన 'రాజా టెక్స్‌టైల్స్' లో రాత్రి దొంగలు పడి వుత్తటీరువాలు పదిలేశారు. వాటిని యర్రం రాజు వేలం వేస్తున్నాడు, ఏడుస్తో, అప్పలకొండ పాట దగ్గిర నిలబడి పోయేడు.

ముకుందం రాసిన కథలు ఈమధ్య తిరుగుపోస్టులో వచ్చేస్తున్న సంగతీ, ఆ పర్నాటినుంచీ రంగమణి, కనిపించర రాజారావు క్షవరం మానేసిన సంగతీ అప్పలకొండకి తెలీదు .... తెలుసుకునే అవసరమూ, అర్హతా, అతనికిలేవు.

ఆ నెలనుంచీ కూలీలందరికీ మూడు రూపాయలు పెంచుతున్నారన్న సంగతి మాత్రం సాయంత్రం తెలిసింది. దాన్ని అతను వూహించుకోలేదు.... హుషారుకు పట్టపగ్గాల్లేవు. మూడు దూలాలు కలిపి దాటేశాడు. రాత్రికి నూరిని గాలిలో ఎగరేసి పట్టుకున్నాడు. మామూలుగా అంబలి తాగేసి, కూనిరాగాలు ప్రారంభించాడు. దూరంనించి వేలంపాట కేకలు వినిపిస్తున్నాయ్ యింకా ***

## డాక్టరు శ్రీదేవి

(22 వ పేజీ తరువాయి)

ప్రవర్తించి వింతవ్యక్తులుగా చలామణి అవుతారు. శ్రీదేవి నాయికలు అటువంటివారే. అందుకనే - ఆమె వ్రాసే ప్రతికథ - అందులో - మామూలు మనుష్యులమైన మనం వూహించలేని - మనుష్యులు- వారి ప్రవర్తనలతోనూ నిండివుండేది.

అన్నపూర్ణావారి ఒక చిత్రానికి ఆమె కథవ్రాయబోతుండగా ఆమె మరణించింది. దాదాపు నెలరోజులనుంచి ఆమె సుస్తీగా ఉంది. ఉదరకోశంలో కంతి పెరిగింది, చివరకు అదే ఆమెను మ్రింగివేసింది.

ఆమెకు భర్త, ఒక కూతురు, తల్లి, ఒక తమ్ముడు, చెల్లెలు ఉన్నారు.

కాలాతీతవ్యక్తులు, ఉరుములు మెరుపులు అన్న కథలు సంపుటి ప్రచురింపబడ్డాయి. ఇంకా ప్రచురితం కావల్సిన కథలు, ఒమర్ ఖయ్యాం గేయకావ్యం - ఇంకా ఎన్నో గేయాలు ఉన్నాయి.

ఇవన్నీ మనకు వదలి శ్రీదేవి వెళ్ళిపోయింది. — బ్రతికిఉంటే యింకా ఎన్ని ఉత్తమరచనలు చేసేదో అన్న ఆశ మనకు మిగిల్చి వెళ్ళిపోయింది. కాదు వెళ్ళిపోలేదు - కాలాతీత వ్యక్తులు నవలద్వారా ఆమె చిరంజీవి.

## జారిన ప్రభ

( 8 వ పేజీ తరువాయి)

అయినా బాబు లేస్తాడేమో, నిద్దుర పోతున్నాడేమో'

'ఆ అమ్మాయికి, చిన్నారి హృదయానికేం తెలుసు బాబు శాశ్వతంగా నిద్దుర పోతున్నాడని. మూల్గింది బాధతో ప్రభతల్లి.

ప్రభ ఆకాశం వైపు చూసింది: సూర్యప్రభ తల్లి పోతోంది- ఆకాశంలో చుక్కలు మెరుస్తున్నాయి- ఒక చుక్క ప్రభవైపు చూసింది- పాప నవ్వులా నవ్వింది చుక్క.

'అమ్మా' పాప అక్కడ కనిపిస్తున్నాడే అరిచింది ప్రభ-

ఆమె తల్లి మళ్ళీ ఏడ్చింది బాధగా —

## నగరంలో నాటకరంగం

(14 వ పేజీ తరువాయి)

ప్రఖ్యాత దర్శకుడు శ్రీ సి. ఎస్. రావు మొదలయినవారు అభినందనలు తెలిపారు.

ఏదో ఒక ప్రదర్శన ఒక్కసారి వెయ్యగలగటం అంత కష్టంకాదు. తిరిగి తిరిగి ప్రదర్శనలు వేయగలిగి, విబేధాలు మొదలయినవి చేరనీయ్యకుండా అందరినీ కలిసి కట్టుకొని పనిచేయగలగడంలోనే ఏదైనా సంస్థయొక్క గొప్పదనం కనిపిస్తుంది. అది ఐ. ఎన్. టి. సాధిస్తుందని ఆశిద్దాం.


భయపడకండి

పోలియో అను పిలువబడు స్నాయువాతం చూసి భయపడకండి.

ఆయుర్వేద పద్ధతులలో గ్యారంటీగా కుదర్చ గలం.

ఇప్పటికే ఎన్నో కేసులు కుదిర్చాం.

వివరములకు :

శ్రీ లక్ష్మీ నృశింహ
ఆయుర్వేద వైద్యశాల
మచిలీపట్నం.